అడల్ట్స్ ఓన్లీ కథ A




# వాలుజడ

రోజులాగే సాయంత్రం ఆరు గంటలకల్లా చేతిలో కాఫీ కప్పుతో సహా బాల్కనీలోకి చేరిపోయాడు చంద్రం.

సంధ్యా సమీరం చల్లగా పలకరించింది.

కొంచెం రిలాక్సయి, రెయిలింగ్ నానుకుని కాఫీని సిప్ చేస్తూ అనుకున్నాడు 'ఈ బాల్కనీలని కనిపెట్టిన వాళ్ళు గొప్పవాళ్ళు.. ఇవే లేకపోతే ఈ కాంక్రీటు అరణ్యాల్లో ఇంతమాత్రం ఊపిరి పీల్చుకోవడానికి కూడా అవకాశం ఉండదు.'

అలా అనుకోగానే అతని పెదాలు అల్లరిగా విచ్చుకున్నాయి. 'ఈ బాల్కనీలే లేకపోతే తనలాంటి యువకులకి ఎదురింట్లోని కన్నె పిల్లల్ని కన్నులారా చూడగలిగే అవకాశం కూడా ఉండేది కాదు' అన్న ఆలోచన రావడం వల్ల.



ఆకునూరి మురళీకృష్ణ

అలవాటు ప్రకారం అతని చూపులు ఎదురింటి బాల్కనీ వైపు మళ్ళాయి. తన స్వప్న సుందరి ఇంకా అరుదెంచలేదు.

నెమ్మదిగా పచార్లు చేస్తూ కాఫీని సిప్ చేయసాగాడు.

మధ్య మధ్యలో అతని కళ్ళు ఎదురింటి బాల్కనీ తలుపులు తడుతూనే ఉన్నాయి.

కాస్సేపటికి అవి తెరుచుకున్నాయి.

స్వర్గద్వారపు తలుపులు తెరుచుకున్నట్లుగా అనిపించింది చంద్రానికి.

ఒక చేతిలో వార పత్రికతో, మరో చేతిలో చెగోడీల ప్లేటుతో వయ్యారంగా నడుస్తూ, బాల్కనీలోకి వచ్చింది సుందరి. విరబోసుకున్న జుట్టుతో తలమీద దువ్వెన గుచ్చుకుని వచ్చింది జడ వేసుకోవడానికని వీలుగా.

కాఫీ త్రాగడం మర్చిపోయి అలాగే చూస్తూ వుండిపోయాడు చంద్రం, ఆమె నడుస్తున్న విధానానికి.

ఆమె అంత దూరం నుంచే చంద్రాన్ని చూసి గుర్తుపట్టి, పెదవులు విడీ విడనట్లుగా నవ్వింది.

ఆమె నవ్వుకి మైమరచిపో

తూనే చంద్రం కూడా మొహమాటంగా నవ్వి తల దించుకున్నాడు.

వాళ్ళిద్దరి మధ్యా పెద్ద పరిచయమేమీ లేదు.

అసలా మాత్రం పరిచయం కూడా ఉండకపోతేనే మంచిది అనుకున్నాడు చంద్రం. పరిచయం ఉంటే అంత స్వేచ్ఛగా, ఆమెని చూడగలిగే అవకాశం ఉండదని.

కానీ అనుకోకుండా కొన్ని రోజుల క్రితం ఇద్దరికీ కూరల కొట్టు దగ్గర పరిచయం ఏర్పడింది.

ఆమె పేరు సుందరి.

కంప్యూటర్స్‌లో పీజీ డిప్లమో చేసి ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తోంది.

సాయంత్రం పూట వారపత్రిక చదువుతూ స్నాక్స్ తింటూ గంటసేపు జడ వేసుకోవడం ఆమె హాబీ. ఈ విషయం ఆమె చెప్పలేదు. చంద్రానికి తెలుసు. అసలు ఆమెకున్న ఆ అలవాటే చంద్రానికి ఆమె మీద ఇంట్రస్టు పెరిగేలా చేసింది.

మొహమాటానికి కాసేపు చూపులు మరల్చుకున్నా, ఎంతోసేపు అటువైపు చూడకుండా ఉండలేకపోయాడు చంద్రం.

ఆమె మాత్రం చంద్రాన్నేమాత్రం పట్టించుకోనట్లుగా, ఉయ్యాల్లో కూర్చుని చెగోడీలు తింటూ పత్రికని తిరగేయసాగింది.

విరబోసుకున్న జుట్టు భుజాల మీదుగా పరుచుకుంది.

చంద్రబింబంలాంటి ముఖం.


నల్లటి ఒత్తయిన కురులు.

'ఆకాశంలోకి రాబోయిన నక్షత్రాలు ఆమె కురులని చూసి మేఘాలని భ్రమపడి అక్కడే చేరిపోతాయేమో' ననుకుంటే నవ్వొచ్చింది చంద్రానికి.

అంత అందమైన, పొడవైన జుట్టు ఈరోజుల్లో బాపు సినిమాలో హీరోయిన్‌కి తప్ప ఇంకెవరికీ ఉండదు.

ఆమె అందమంతా ఒక ఎత్తు. ఆమె వేసుకునే వాలుజడ ఒక ఎత్తు అనిపిస్తుందని చంద్రానికి. ఆ జడ అందాన్ని చూడడానికి రెండు కళ్ళూ సరిపోవేమోననిపిస్తుంది.

వెనక్కి వేసుకున్నప్పుడు జఘనపు అందాల మీద, ముందుకు వేసుకున్నప్పుడు పరువపు ఎత్తుల మీదా, నడుస్తున్నప్పుడు వయ్యారి నడుముకు అటూ ఇటూ కదులుతూ లాస్యంగా ఆ జడ చేసే నాట్యానికి చంద్రం ఎంతగా ముగ్ధుడయిపోయాడంటే... తను పెళ్ళంటూ చేసుకుంటే పొడవాటి జడ వున్న అమ్మాయినే చేసుకోవాలని గట్టిగా తీర్మానించేసుకున్నాడు.



## లయ హోటల్ బిజినెస్

ఉత్తమ నటిగా నంది అవార్డుల్ని గెలుచుకున్న లయ విజయవాడ అమ్మాయి అని అందరికీ తెలుసు కదా! ఇప్పుడామె విజయవాడలో ఓ రెస్టారెంట్‌ని మొదలెట్టే సన్నాహాల్లో వుందని టాలీవుడ్ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇది పూర్తి స్వచ్ఛమైన వెజిటేరియన్ రెస్టారెంట్‌ట. అయితే ఆమె శ్రేయోభిలాషులు మాత్రం ఓ మల్టీకుయిజిన్ రెస్టారెంట్‌ని ప్రారంభించమని సలహా ఇస్తున్నారుట. అంటే నాన్ వెజ్ గత్రాలు కూడా వుంటాయన్నమాట. ఏదేమైనా ఈరోజుల్లో ఫుడ్ బిజినెస్ ఈజ్ ది బెస్ట్ బిజినెస్ అని లయ కూడా గ్రహించినట్టు వుంది!

'అలిగిన వేళనే చూడాలి. గోకుల కృష్ణుని అందాలు' అని పాటలో చెప్పినట్లుగా ఆ సుందరి అందాలని చూడాలంటే ఆమె జడ వేసుకునే టైములోనే చూడాలి అనిపిస్తుంది చంద్రానికి.

అందుకే ఎన్ని పనులున్నా పక్కన పెట్టేసి సాయంత్రమయ్యేసరికి ఠంచనుగా బాల్కనీలోకి చేరిపోతాడు రోజూ. అతన్ని నిరుత్సాహపరచడం ఇష్టం లేనట్లుగా ఒక ఐదు నిముషాలు అటూ ఇటూగా ఆమె కూడా ప్రత్యక్షమైపోతుంది.

ఆమె ఏమన్నా అనుకుంటుందేమోనని మనసులో కొంచెం గిల్టీగా వున్నా, ఆ అందమైన అనుభూతిని మిస్సవడం ఇష్టంలేక చూడకుండా ఉండలేకపోతున్నాడు.

అయినా, 'అందములున్నది ఆనందముకేగా..' అంటూ పాత సినిమా పాటని తల్చుకుని సర్దుకుపోతాడు.

ఎదురింటి బాల్కనీలో సుందరి ఉయ్యాల్లోంచి కొంచెం పక్కకి ఒంగి వాళ్ళ అమ్మని పిలవడం కనిపిస్తోంది.

కాస్సేపటికి సుందరి వాళ్ళ అమ్మ వచ్చి ఉయ్యాల్లో సుందరి పక్కన కూర్చుని ఆమె తలవంచి తిన్నగా పాపిడి తీసి దువ్వెన సుందరి చేతిలో పెట్టింది.

ఆమె లేచి వెళ్ళబోతూ సుందరితో ఏదో అంది విసుగ్గా.

బహుశా ''అద్దం తెచ్చుకోవచ్చు కదా?'' అంటోందేమోననుకున్నాడు చంద్రం.

సుందరి ఓ చేత్తో చెగోడీల పళ్ళేన్నీ, మరో చేత్తో పుస్తకాన్ని చూపిస్తూ 'ఇంక అద్దమెలా తెచ్చుకోను?' అని అడుగుతున్నట్లుంది.

ఆమె తల కొట్టుకుని లోపలికి వెళ్ళిపోయింది.

చంద్రానికి నవ్వొచ్చింది. ఇది రోజూ జరిగే తంతే!

సుందరి వారపత్రికని ఉయ్యాల బల్ల మీద వుంచి చెక్కు తీసుకోవడానికి దువ్వెన జుట్టు క్రింద వుంచుకుని రెండు చేతులూ పైకెత్తి దువ్వుకోసాగింది. పొడవాటి జుట్టేమో... ఆమె చేతులు ఎంత పైకెత్తినా జుట్టు కొసలు ఇంకా అందడం లేదు.

చూస్తున్న చంద్రానికి ఒక్క క్షణం గుండె లయ తప్పినట్లనిపించింది.

చేతులలా పైకెత్తడం వల్ల అసలే పల్చగా వున్న ఆమె ఉదరం మరింత లోపలికిపోయి ఎదభాగం ముందుకు పొడుచుకు వచ్చింది. ఒంపుగా వున్న నడుము విల్లులా మరింత ఒంగింది. నడుము క్రింది భాగం అప్రయత్నంగానే పైకి లేచింది.

ఆమెనా భంగిమలో చూసి వుంటే, అజంతా శిల్పాలు చెక్కిన కళాకారుడికైనా మతిపోయి ఉండేది.

తట్టుకోవడం చంద్రం వల్ల కాలేదు.

ఆమె ఇటు వైపు చూస్తోందన్న అనుమానం రాగానే చంద్రం చూపులు మరల్చుకుని జాగ్రత్త పడుతున్నాడు.

జుట్టు చిక్కు తీసి తీసి అలసిపోయిందేమో.. దువ్వెన జుట్టులోనే వుంచుకుని ఉయ్యాల బల్ల మీద కాళ్ళు జాపుకుని గొలుసు నానుకుని

కూర్చుని ఊగుతూ మళ్ళీ పుస్తకం చదువుకోసాగింది సుందరి.

గాలికి ఆమె కురులు వింజామరల్లా ఊగుతున్నాయి.

ఆమె భుజాల మీదా, గుండెల మీదా స్వేచ్ఛగా పరుచుకుని గాలికి అటూ ఇటూ కదులుతుంటే, ఆ కురుల అందాన్ని చూస్తూ ఆసువుగా కవిత్వం చెప్పాలనిపిస్తోంది చంద్రానికి.

పుస్తకం చదువుతూనే జుట్టుని జడ వేసుకోవడానికి వీలుగా పాయలు తీసింది. పుస్తకం పక్కన పెట్టి మళ్ళీ చేతులు పైకెత్తి జడ వేసుకోసాగింది.

ఆమె చేతులు పైకీ క్రిందికీ కదిలినప్పుడు ఆమె ఎద పొంగులు చేసే సందడి చూస్తుంటే చంద్రానికి ఊపిరి ఆడడం లేదు.

జడ అల్లుకుంటూ ఆమె చేసే ప్రతి కదలికా ఒక్కో నాట్య ముద్రలా అనిపిస్తోంది చంద్రానికి. అలాగే చూస్తూ వుండిపోయాడు.

అల్లడం పూర్తి చేసి జడ వెనక్కి వేసుకుంది.

వయ్యారంగా వెనక్కి ఒంగి సంతృప్తిగా చూసుకుంది.

బాల్కనీలోంచి లోపలికి వెళ్ళిపోబోతూ ఒకసారి ఇటువైపు చూసింది. చంద్రం ఇంకా అక్కడే నిలబడి వుండడం గమనించి అతను ఇంతసేపూ తననే చూస్తున్నాడన్న విషయం అర్థమై ఒక్క క్షణం చురుగ్గా చూసింది అతని వంక.

పైటకొంగు నడుం చుట్టూ తిప్పి బొడ్లోదోపి విసురుగా వెనక్కి తిరిగింది. విస విసా నడుస్తూ అక్కడ్నుంచి వెళ్ళిపోయింది.

ఆమె అలా నడుస్తూ వెళ్ళిపోతుంటే పిరుదుల మీద నాట్యం చేస్తున్న వాలుజడనే తన్మయత్వంతో చూస్తూ వుండిపోయాడు చంద్రం.

★ ★ ★


''నువ్వివాళ విషయం తేల్చాల్సిందే. ఈ అమ్మాయికేం తక్కువైందని నువ్వీ సంబంధం వద్దంటున్నావు?'' నిలదీస్తున్నట్లుగా అడిగింది చంద్రం అక్క రుక్మిణి.

ఆమె అలా అడగడం అది నాలుగోసారి.

చంద్రం అదేమీ పట్టనట్లుగా సోఫాలో కూర్చుని రిమోట్‌తో టీవీలో ఛానల్స్ మారుస్తున్నాడు.

''మీరు మాట్లాడరేమండీ'' టీవీ చూస్తున్న భర్తని మోచేత్తో పొడుస్తూ అంది రుక్మిణి.

''అలా అన్ని ఛానల్స్ ఎందుకు మారుస్తావు? ఏదో ఒక ఛానల్ తిన్నగా ఉంచితే చూస్తాం కదా?'' అన్నాడు విష్ణుమూర్తి చంద్రంతో.



''నేనడగమంటున్నది పెళ్ళి సంబంధం గురించి'' భర్త మీద విసుక్కుంది రుక్మిణి.

''నిజమే చంద్రం..ఆ పిల్లకేం తక్కువని నువ్వు కాదంటున్నావో నాకు అర్థం కావడం లేదు'' అన్నాడాయన.

''జడ తక్కువని...ఆ అమ్మాయి జడ చూసారా మీరు? ఎలక తోకలా వుంటుంది'' విసుగ్గా అన్నాడు చంద్రం.

''నా మొహంలా వుంది..జడ పెద్దది లేదని పిల్లని కాదంటావా? జడతో చేస్తావా సంసారం?'' విడ్డూరంగా చూస్తూ అంది రుక్మిణి.

''మీ ప్రశ్నలన్నింటికి నేను సమాధానం చెప్పలేను. నా ఇష్టాలు నాకుంటాయి. మీరు వెయ్యి చెప్పండి లక్ష చెప్పండి. నాకు జడే ముఖ్యం'' అన్నాడు చంద్రం విసురుగా అక్కడినుంచి లేచి వెళ్ళిపోతూ.

★ ★ ★

ఆరోజు సుందరి అలా కోపంగా చూసిన దగ్గర్నుంచీ చంద్రానికి చాలా బాధగా వుంది. తను అలా చూడటం తప్పే. కానీ తననలా చూడకుండా ఉండలేని ఆశక్తుడిని చేసి వశపరుచుకుందామె వాలుజడ!

అంతకుమించి వేరే దురుద్దేశం తనకి లేదని ఆమెకెలా చెప్పడం?

ఆమె కనిపిస్తే ఆమెకర్థమయ్యేలా 'సారీ' అయినా చెప్పాలనుకున్నాడు.

కానీ నాలుగు రోజులవుతున్నా ఆమె ఎక్కడా కనిపించలేదు.

కనీసం సాయంత్రం పూట జడ వేసుకోవడానికి కూడా బాల్కనీలోకి రావడం లేదు.

నీటిలోంచి బయటపడ్డ చేప పిల్లలా వుంది చంద్రం పరిస్థితి.

ఆమె తనని అపార్థం చేసుకుందన్న బాధ ఒకవైపు...ఆమె వాలుజడని చూడడం మిస్సయిపోతున్నాడన్న బెంగ మరోవైపు.

దానికి తోడు ఇంట్లో ఈ పెళ్ళి సంబంధాల గొడవ..

## లక్ష్మీ సింధు

**ముంబాయి ముద్దుగుమ్మ సింధు దులానీ మోడలింగ్ నుంచి సినిమాల్లోకి వచ్చింది. 'ఐతే' సినిమాలో ఓ ముఖ్య పాత్ర ద్వారా పరిచయమయ్యాక, ఆ సినిమా సూపర్ హిట్టయినా కూడా సింధుకి అవకాశాలు కరువయ్యాయి. అప్పట్లో చూడ్డానికి మరీ చిన్నపిల్లలా వుండడమే ఇందుకు కారణం కావచ్చు అనేది సినీ పండితుల ఉవాచ. ఇప్పుడు కొంత గ్యాప్ తరువాత సింధుకి 'అతనొక్కడే' చిత్రంలో వచ్చిన అవకాశం జాక్‌పాట్ కొట్టినట్టే అయింది. ఈ సినిమాతో ఆమె ఒక్కసారిగా అటు ఇండస్ట్రీని, ఇటు ప్రేక్షకుల్ని ఒక్కసారిగా ఆకట్టుకుంది. ఇంక చెప్పేదేముంది? ఛాన్స్‌లే చాన్సులు. ఆమె మాత్రం జాగ్రత్తగా సినిమాల్ని ఎంపిక చేసుకుంటానంటోంది.**

చం(ద్రానికి విసుగు ఎక్కువైపోతోంది రోజురోజుకీ.

ఇలా దాదాపు పది రోజులు గడిచాక హఠాత్తుగా ఒకరోజు సుందరి బజార్లో కనిపించింది చం(ద్రానికి.

ఎడారిలో నడుస్తున్న వాడికి నీటి చెలమలు కనిపించినట్లు మెరిసాయి చం(ద్రం కళ్లు.

వడి వడిగా నడుస్తూ ఆమెని సమీపించబోయాడు.

అంతలోనే ఒక్కసారిగా కరెంటు షాక్ తగిలిన వాడిలా ఆగిపోయాడు!

ఆమె నడుస్తున్నప్పుడు ఎప్పటిలా పిరుదుల మీద ఊగుతూ నాగుపాములా బుసకొట్టే వాలుజడ లేదు.

జుట్టుని భుజాల కింద వరకూ కత్తిరించుకుని పోనీ టైల్ వేసుకుంది!

చం(ద్రం ఆమెని సమీపించే లోపులే గబగబా రోడ్ (క్రాస్ చేసి ఆటో ఎక్కి వెళ్ళిపోయింది.

చం(ద్రం స్థాణువులా నిల్చుండిపోయాడు.

ఏమయింది సుందరికి?

ఎందుకిలా చేసిందీ?!

గబ గబా ఇంటికి చేరుకుని, పన్నెండేళ్ళ తన అక్క కూతురికి లంచం ఇచ్చి ఎదురింటికి పంపించి సుందరి ఎందుకలా చేసిందో వాకబు చేసి రమ్మని బతిమాలాడు.

ఆమె తెచ్చి చెప్పిన అరకొర సమాచారాన్ని (క్రోడీకరించుకుంటే తెలిసినదేమంటే సుందరి కొత్తగా ఉద్యోగంలో చేరిందట. ఆ కంపెనీ వాళ్ళ (డెస్ కోడ్ (ప్రకారం మోడర్న్ (డెసులు వేసుకోవాలి. మోడర్న్ (డెసుల మీదకి వాలుజడ బాగోదని జుట్టు కత్తిరించుకుంది!

'హతవిధీ' అనుకున్నాడు చం(ద్రం.

ఎంత అందమైన వాలుజడ?!


## సన్నీకి కోపమొచ్చింది

**సన్నీ డియోల్ సినిమాలు వెరైటీగా ఉంటాయన్నది అందరికీ తెలిసిందే. సన్నీడియోల్ ఈమధ్య మంచి పెర్ఫార్మెన్స్ ఉన్న పాత్రలంటే తనకెంతో ఇష్టమని చెప్పాడు. దామిని, జోబోలేసే నిహాల్ వంటి చిత్రాల్లో నటించిన ఈనటుడు ఈమధ్య చాలా బాగా తన బాడీని పెంచేశాడు. కొత్తదనం ఎక్కడుంటే అక్కడ (ప్రేక్షకులుంటారని నమ్మే సన్నీ డియోల్ తన చేతివేళ్ళే తన హావభావాల్ని బాగా పలికిస్తాయంటున్నాడు. ఫింగర్ పవర్ అంటే ఇదేనేమో!**







నిర్దాక్షిణ్యంగా అలా కత్తిరించి పారేస్తుందా?

'హృదయం లేని సుందరీ' అనుకున్నాడు బాధగా.

★★★

''ఏరా.. ఈ ఫోటో చూడు'' అంటూ ఇచ్చింది రుక్మిణి.

నిరాసక్తంగానే ఫోటో అందుకుని చూసాడు చం(ద్రం.

ఫోటోలో నిల్చున్న అమ్మాయి జడ మోకాళ్ళ వరకూ వేలాడుతోంది. జడ కోసమే ఫోటో తీసినట్లుగా అద్దం ముందు నిలబెట్టి తీసారు.

''నచ్చిందా'' కళ్ళెగరేస్తూ అంది.

ఏదో గొప్ప ఘనకార్యం సాధించినట్లుగా వెలిగిపోతోందామె ముఖం.

చం(ద్రానికి ఒళ్లు మండిపోయింది.

''నా మొహంలా వుంది'' అన్నాడు ఫోటోని నేలకేసి కొడుతూ.

రుక్మిణికి కూడా బాగా కోపం వచ్చింది.

''నీకు సంబంధాలు చూడడం నా వల్ల కాదు.. ఇంక నీ పెళ్ళి గురించి మాట్లాడితే ఒట్టు'' అంటూ ఫోటో తీసుకుని కోపంగా వెళ్లిపోయింది.

నిస్సహాయంగా లేచి బాల్కనీలోకి వచ్చాడు చం(ద్రం.

అతను అసహనంగా పచార్లు చేస్తుంటే ఎదురింటి బాల్కనీలో మెరుపు మెరిసినట్లయింది.

చేతిలో చెగోడీల పళ్ళెం, వారప(త్రిక, నెత్తిమీద దువ్వెనతో దేవతా స్త్రీలా (ప్రత్యక్షమయింది సుందరి మళ్ళీ.

చం(ద్రం ఏమా(త్రం ఆసక్తి లేకుండానే అటు వైపు చూసాడు.

ఎప్పటిలానే ఆమె పెదవులు విడీ విడనట్లుగా నవ్వింది.

చెగోడీలు తింటూ ముడి వేసుకున్న జుట్టు విప్పి ఒక్కసారి తల విదిలించింది. జుట్టంతా భుజాల నిండుగా పరుచుకుంది.

వారప(త్రిక చదువుతూ పచార్లు చేస్తూ జుట్టు చిక్కు తీసుకోసాగింది.

ఆమె చేతులు ఎప్పటిలాగే లయబద్ధంగా కదులుతున్నాయి.

పాపిడి తీసుకోకుండా జుట్టంతా వెనక్కి దువ్వుకుంది, అంతే సొగసుగా. చేతులు పైకెత్తి జుట్టుని టైట్‌గా పట్టుకుంది రబ్బర్ బ్యాండ్ పెట్టుకోవడం కోసం.

చూస్తున్న చం(ద్రంలో మళ్ళీ హృదయస్పందన మొదలైంది.

పోనీటైల్ వేసుకుని ఎప్పటిలానే వయ్యారంగా వెనక్కి ఒంగింది ఆమె సరిచూసుకోవడం కోసం.

'చక్కనమ్మ చిక్కినా అందమే' అన్నట్లుగా వాలుజడ పోనీ టైల్ అయినా ముద్దొస్తోందే? అనుకున్నాడు చం(ద్రం ఆనందంగా.

గత పదిరోజులుగా మనసులోని దిగులంతా చేత్తో తీసేసినట్లుగా పోయింది!

చుడీదార్ చున్నీని నడుముకు బిగించి కట్టుకుని పోనీటైల్ ఊపుకుంటూ లోపలికెళ్ళిపోతున్న సుందరిని చూస్తుంటే మొట్టమొదటిసారిగా తెలిసింది చం(ద్రానికి...

'ఇన్నాళ్ళూ తనని కట్టిపడేసినది ఆ సుందరి తాలూకు జడ కాదనీ, జడ తాలూకూ సుందరి' అని!

వెను వెంటనే అతని గుండె కొట్టుకునే వేగం రెట్టింపయింది.

గబగబా బాల్కనీలోంచి ఇంట్లోకి పరిగెత్తాడు 'ఇంక నీ పెళ్ళి గురించి మాట్లాడితే ఒట్టు' అంటూ ఇందాకా కోపంగా వెళ్ళిపోయిన అక్కని బతిమాలుకోవడం కోసం.

☆